కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కనకయ్య, జడ్పీ చైర్‌పర్సన్ బిందు

పేదింటికి వరం కల్యాణలక్ష్మి

ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య

బయ్యారం, జనవరి 18 : పేదింటి ఆడ బిడ్డల పెండ్లికి కల్యాణలక్ష్మి వరమని ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో 21 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను ఆయన జడ్పీ చైర్‌పర్సన్ అంగోత్ బిందుతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పేదింటి ఆడ పిల్లల పెండ్లికి తల్లిదండ్రులు ఎంతో ఇబ్బంది పడతారని తెలిపారు. వారిని ఆదుకు నేందుకు కల్యాణలక్ష్మి ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఎన్నికల ముందు హామి ఇచ్చిన హామీ మేరకు రూ.లక్షతోపాటు తులం బంగారం త్వరలోనే ఇస్తామని తెలిపారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్ర మంలో తహసీల్దార్ ఇమ్మాన్యుయేల్, సర్పంచ్ కోటమ్మ, ఎంపీటీసీ శైలజారెడ్డి, కుమారి, సొసైటీ చైర్మన్ మధుకర్‌రెడ్డి, ఉప సర్పంచ్ కవిత తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ దవాఖానలో మెరుగైన వైద్యం

గార్ల, జనవరి 18: ప్రభుత్వ దవాఖానలో మెరుగైన వైద్యం అందుతున్నదని సీహెచ్‌సీ వైద్యాధికారి హనుమంతరావు అన్నారు. గురువారం గార్ల సీహెచ్‌సీలో జీవంచిపల్లికి చెందిన శ్రావణికి నార్మల్ డెలివరీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ దవాఖానలో సుఖ ప్రసవాలను ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నర్స్ బాల గోపి, స్వరూప, ఆశ వర్కర్ పుష్ప, ఉమా, కళావతి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న హనుమంత రావు

కూలీ రేట్లు పెంచాలి

గార్ల, జనవరి 18: కూలీ రేట్లు పెంచాలని భవన నిర్మాణ కార్మికులు సీఐటీయూ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో గురువారం సమ్మెకు దిగారు. ఈ సందర్భంగా సీఐటీయూ నాయకులు మాట్లాడుతూ.. పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలకనుగుణంగా కూలీ రేట్లను పెంచాలని డిమాండ్ చేశారు. 45ఏళ్లు దాటిన వారందరికీ పింఛన్ సౌకర్యం కల్పించాలని, కార్మికులకు బైక్‌లు, రేషన్ కార్డులు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు జడ శ్రీను, మౌలానా, వెంకన్న, రవీందర్, ఎల్లయ్య, మాధవ రావు, నాగేశ్వరరావు, యాదగిరి పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

గూడూరు, జనవరి18 : రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతిచెందిన ఘటన మండలంలోని వాయిల్‌బంధం గ్రామ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. నాయకపల్లి గ్రామానికి చెందిన బిర్రు ఉప్పలయ్య(50) పక్కన ఉన్న బొల్లేపల్లి గ్రామంలో గేదెల కాపరిగా పనిచేస్తున్నాడు. బుధవారం మండలంలోని గుండెంగ గ్రామంలో ఓ శుభకార్యానికి బైక్‌పై వెళ్లి రాత్రి సమయంలో తిరిగి వస్తున్నాడు. ఈ క్రమంలో వాయిల్‌బంధం సమీపంలో బైక్ అదుపుతప్పి కిందపడి చనిపోయాడు. అతడికి కుమారుడు, ముగ్గురు కుమార్తెలు, భార్య ఉన్నారు. కొడుకు రాజు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

యూటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

గూడూరు, జనవరి18 : టీఎస్ యూటీఎఫ్ ఉపాధ్యాయుల సమస్యలపై ని రంతరం పోరాడుతుందని సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ధనసరి రమేశ్ అన్నా రు. గురువారం ఆయన సంఘం బాధ్యులతో కలిసి మచ్చర్ల గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో క్యాలెండర్, డైరీని ఆవిష్కరించారు. అనంతరం రమేశ్ మాట్లాడుతూ.. నూతనంగా ఏర్పడిన ప్రభుత్వం ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరిస్తూ, వేతనాలను ప్రతినెలా 5వ తేదీలోపు ఇవ్వాలన్నారు. పెండింగ్‌లో ఉన్న మూడు డీఏలను విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షుడు బత్తుల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి తేజావత్ రవీందర్, హెచ్ఎం మంగీలాల్, ఉపాధ్యాయులు సూర్యనారాయణ, ప్రభాకర్, రాజు, అనిల్, దేవేందర్, జ్యోతి, సంధ్య, చందా, యాకూబ్ పాల్గొన్నారు.

కొత్తగూడలో..

కొత్తగూడ : కొత్తగూడ మండల విద్యావనరుల కేంద్రంలో టీఎస్ యూటీఎఫ్ క్యాలెండర్‌ను సంఘం జిల్లా కార్యదర్శి మల్కం వీరస్వామి, మండలాధ్యక్షుడు తుర్స శ్రీరాములు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి వజ్జ సుభాశ్, గంగారం మండల అధ్యక్షుడు సువర్ణపాక సమ్మయ్య, ఎఫ్‌డబ్ల్యూఎఫ్ కన్వీనర్ శివకృష్ణ, ఈసం నర్సింహారావు, రాంచందర్, నారాయణ, ఈరులాల్, విజేందర్ పాల్గొన్నారు.

నెల్లికుదురులో..

నెల్లికుదురు, జనవరి 18 : తెలంగాణ గెజిటెడ్ లెక్చరర్ల అసోసియేషన్-711 క్యాలెండర్‌ను మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో గురువారం కళాశాల ప్రిన్సిపాల్ అరిగకోటి శ్రీనివాస్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, టీజీఎల్ఏ జిల్లా ప్రధాన కార్యదర్శి కందికొండ బాబు, అసోసియేట్ ప్రెసిడెంట్ దేశెట్టి యాకన్న, రామ్మూర్తి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

డోర్నకల్, జనవరి 18 : డోర్నకల్ జడ్పీహెచ్ఎస్ పాఠశాల ఆవరణలో జన విజ్ఞాన వేదిక (జేవీవీ)ఆధ్వర్యంలో చెకుముకి సైన్స్ సంబురాల వాల్‌పోస్టర్‌ను గురువారం మండల నోడల్ అధికారి అంగోత్ లక్ష్మా, హెచ్ఎం నర్సింహారావు ఆవిష్కరించారు. జన విజ్ఞాన వేదిక మండల అధ్యక్షుడు కే రాజేశ్వర్ మాట్లాడుతూ.. ఈ నెల 19న పాఠశాల స్థాయి, 27న మండల స్థాయి, వచ్చే నెల 3న జిల్లా స్థాయి, 9న రాష్ట్ర స్థాయిలో విద్యార్థులకు పరీక్షలు నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి భిక్షపతి, ఉపాధ్యాయులు శ్రీనివాస్, రమేశ్, బిచ్చు, వసంత రాణి, మంజులత, కమల, భవాని, అమీనా, సురేశ్, రమేశ్ పాల్గొన్నారు.

రోడ్డు భద్రత మాసోత్సవాల..

మహబూబాబాద్ రూరల్, జనవరి 18 : జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల పోస్టర్‌ను గురువారం కలెక్టరేట్‌లో కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఒక్క రూ ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ ప్రమాదాలను నివారించాలన్నారు. వచ్చేనెల 14 వరకు నిర్వహించే కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. డీటీవో (ఎంఈఐ) ఎం వెంకన్న , సిబ్బంది పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

TO-LET

★HNK బాలసముద్రం LIC డివిజన్ ఆఫీస్ ప్రక్కన 1st ఫ్లోర్ 2000 Sft. ఆఫీసెస్, కమర్షియల్, BIG Family కి కిరాయికి ఇవ్వబడును. సంప్ర: సెల్: 9908117447

NTW-323115

WANTED

★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం: 18K. Ph: 9160900024/9640400073.

NT-319415

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా వివాంచు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777618
9182777213
WARANAGAL
9182777556
9182777557
9182777558
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777554
JANGAON
9182777565

స్వచ్ఛ సర్వేక్షణ్‌లో 'డోర్నకల్'

- తడి, పొడి చెత్త సేకరణ, పరిశుభ్రత, పబ్లిక్ టాయిలెట్ల నిర్వహణలో మెరుగు
- జోనల్ స్థాయిలో 4, రాష్ట్ర స్థాయిలో 52వ ర్యాంకు
- ఆనందం వ్యక్తం చేస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

డోర్నకల్ పురపాలక సంఘం కార్యాలయం

డోర్నకల్‌లో పారిశుధ్య పనులు నిర్వహిస్తున్న పారిశుధ్య కార్మికులు (ఫైల్)

డోర్నకల్, జనవరి 18 : కేంద్ర ప్రభుత్వ విడుదల చేసిన స్వచ్ఛ సర్వేక్షణ్ ర్యాంకుల్లో డోర్నకల్ మున్సిపాలిటీ సత్తా చాటింది. తడి, పొడి చెత్త సేకరణ, నివాస, వాణిజ్య ప్రాంతాల శుభ్రత, పబ్లిక్ టాయిలెట్స్ నిర్వహణలో ముందు వరసలో నిలిచి అవార్డు అందుకున్నది. స్వచ్ఛ సర్వేక్షణ్ -2023 సంవత్సరానికి సంబంధించి మినిస్ట్రీ ఆఫ్ హౌసింగ్ అండ్ అర్బన్ అఫైర్స్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా విడుదల చేసిన ర్యాంకుల్లో 15వేల జనాభా కలిగిన కేటగిరీలో డోర్నకల్ మున్సిపాలిటీ జోనల్ స్థాయిలో 4వ ర్యాంకు, రాష్ట్ర స్థాయిలో 52వ ర్యాంకు, జాతీయ స్థాయిలో 868వ ర్యాంకు సాధించింది. మున్సిపాలిటీలో 28 మంది పారిశుధ్య కార్మికులు ప్రతి రోజూ ఉదయం 5 గంటల నుంచి 10 గంటల వరకు, మధ్యాహ్నం 2 గంటలు నుంచి సాయంత్రం 5 గంటల వరకు విధులు నిర్వర్తిస్తారు. పారిశుధ్య పనులపై ప్రత్యేకంగా దృష్టి సారిస్తారు. ప్రతి రోజూ తడి, పొడి చెత్తను సేకరించి ట్రాక్టర్ల ద్వారా డంపింగ్ యార్డుకు తరలిస్తారు. నివాస, వాణిజ్య ప్రాంతాల పరిశుభ్రంగా ఉంచుతారు. వీటితోపాటు పబ్లిక్ టాయిలెట్ల నిర్వహణను పక్కాగా నిర్వహిస్తారు. ఇంతకు ముందే డోర్నకల్ మున్సిపాలిటీకి ఓడీఎఫ్ ప్లస్ వచ్చింది. స్వచ్ఛ సర్వేక్షణ్‌లో ర్యాంకులు సాధించడంతో మున్సిపల్ కమిషనర్ మున్వర్ అలీ, మున్సిపల్ చైర్మన్ వాంకుడోత్ వీరన్న, మున్సిపల్ వైస్ చైర్మన్ కేశబోయిన కోటిలింగం, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ అధికారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

అందరి సహకారంతో సాధ్యమైంది..

మున్సిపాలిటీ పాలక వర్గ సభ్యులు, పారిశుధ్య కార్మికులు, వార్డు ఆఫీసర్లు సహకారంతోనే డోర్నకల్ మున్సిపాలిటీ స్వచ్ఛ సర్వేక్షణ్‌లో ర్యాంకులు సాధించింది. జోనల్ స్థాయిలో 4వ ర్యాంకు, రాష్ట్ర స్థాయిలో 52వ ర్యాంకు, జాతీయ స్థాయిలో 868వ ర్యాంకు వచ్చింది. కలిసి పనిచేసిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు. మున్సిపాలిటీ అన్ని విభాగాల్లో అభివృద్ధికి కృషి చేస్తాం

- మున్వర్ అలీ , డోర్నకల్ మున్సిపల్ కమిషనర్

సమష్టి కృషితోనే ర్యాంకు

సమష్టి కృషితోనే మున్సిపాలిటీ ర్యాంకులు సాధించింది. పారిశుధ్య పనులపై ప్రత్యేక దృష్టి పెట్టాం. తడి, పొడి చెత్తను ఎప్పటికప్పుడు సేకరించి డంపింగ్ యార్డులకు తరలిస్తున్నాం. పారిశుధ్య పనులపై వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరిస్తున్నాం. రానున్న రోజుల్లో మొదటి ర్యాంకు సాధించేందుకు కృషి చేస్తాం. పారిశుధ్య కార్మికులకు ప్రత్యేక కృతజ్ఞతలు.

- అహ్మద్ , డోర్నకల్ మున్సిపల్ హెల్త్ అసిస్టెంట్,

యాదవుల సమస్యలు పరిష్కరించాలి

- గొర్రెల పంపిణీ పథకాన్ని కొనసాగించాలి
- జీఎంపీఎస్ జిల్లా నాయకుడు అశోక్‌యాదవ్

క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న తహసీల్దార్ మహేందర్

పెద్దవంగర, జనవరి 18 : యాదవుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని జీఎంపీఎస్ జిల్లా కార్యదర్శి బొల్లం అశోక్ యా దవ్ డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఆవరణంలో గొర్రెలు, మేకల పెంపకం దారుల సంఘం (జీఎంపీఎస్) నూతన సంవత్సర క్యాలెండర్‌ను తహసీల్దార్ మహేందర్‌తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అశోక్ యాదవ్ మా ట్లాడుతూ గొర్రెలు, మేకల పెంపకందారుల సంక్షేమాభివృద్ధే లక్ష్యంగా గొర్రెల పంపిణీని గత కేసీఆర్ ప్రభుత్వం చేసిందని అదే రీతిలో రెండో విడుత కోసం గొర్రెల కోసం డీడీలు తీసిన లబ్ధిదారులకు కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే గొర్రెల పంపిణీ చేపట్టాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాల్లో కమ్యూనిటీ భవనాలు నిర్మించాలని, 50 ఏండ్లు నిండిన గొల్ల, కుర్మలకు పింఛన్ అందించాలని కోరారు. ప్రమాదవశాత్తు మృతి చెందిన వారికి ఎక్స్‌గ్రేషియా రూ. 15 లక్షలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో గొర్రెలు, మేకల పెంపకందారుల సంఘ నాయకులు కేశబోయిన మల్లయ్య యా దవ్, తోటకూరి శ్రీనివాస్ యాదవ్, కే వీరన్న యాదవ్, కందుల యాకరాజు యాదవ్, ఉడుత శ్యామ్ యాదవ్, వల్లపు కుమార్ యాదవ్, నిమ్మల వీరన్న యాదవ్, మహేశ్ యాదవ్ పాల్గొన్నారు.

ప్రభుత్వ కళాశాలల్లోనే మెరుగైన విద్య

పోస్టర్ ఆవిష్కరిస్తున్న ప్రిన్సిపాల్ రాములు,

తొర్రూరు, జనవరి 18 : ప్రభుత్వ కళాశాలల్లోనే మెరుగైన విద్య అందుతుందని తొర్రూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ బొలుగాని రాములు సూచించారు. గురువారం తొర్రూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో కరపత్రాలను ఆవిష్కరించారు. 2008 తొర్రూరు పట్టణంలో ప్రారంభమైన ప్రభుత్వ డిగ్రీ కళాశాల అంచలంచెలుగా ఎదుగుతూ ఎందరో విద్యార్థులను ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దిందని చెప్పారు. అనేక మంది విద్యార్థులు ఉన్నత విద్య, ఉద్యోగ రంగాల్లో స్థిరపడ్డారని పేర్కొన్నారు. కళాశాలలో అనుభవతులైన అధ్యాపకులు విద్యాబోధన నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం, ఇతర కార్యక్రమాలు ఇతర సామాజిక అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. బీఏ, బీకాం, బీఎస్సీ, ఎంపీసీ, కంప్యూటర్స్ కోర్సులతో పాటు ప్రతిష్టాత్మకమైన బీఎస్సీ డైయిరీ సైన్స్, సెరికల్చర్ గ్రూపులో విద్యార్థులకు అడ్మిషన్లు కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. కళాశాల విద్యార్థులకు బస్‌పాస్ సౌకర్యం, స్కాలర్‌షిప్‌తో ఇతర ప్రభుత్వ పథకాలన్నీ అందుతాయని తెలిపారు. విద్యార్థులకు హాస్టల్ సదుపాయం ఉందన్నారు. వివరాలకు కళాశాలలో సంప్రదించాలని కోరారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ బానోత్ రెడ్డి, అకాడమిక్ కో-ఆర్డినేటర్ డీ సునీత, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ పద్మ, రోహిణి, పరీక్షల విభాగం ఇన్‌చార్జి రమేశ్ పాల్గొన్నారు.

రైలు కింద పడి ఒకరి ఆత్మహత్యాయత్నం

మహబూబాబాద్ రూరల్, జనవరి 18 : రైలు కింద పడి ఒకరు ఆత్మ హత్యాయత్నానికి పాల్పడిన ఘటన గురువారం పట్టణంలో జరిగింది. స్థానికులు, కుటుంబ సభ్యుల కథనం ప్రకారం.. వేంనూరు గ్రామానికి చెందిన భాషబోయిన యాకన్న పట్టణంలో ఎలక్ట్రికల్ పనులు చేస్తుంటాడు. ఇంట్లో ఘర్షణ పడి మనస్తాపంతో గూడ్స్ రైలు కిందపడి ఆత్మహత్యకు యత్నించాడు. దీంతో అతడి రెండు కాళ్లకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు గమనించి 108 వాహనంలో ఏరియా వైద్యశాలకు తీసుకెళ్లారు. పరిస్థితి విషమంగా ఉండడంతో వరంగల్ ఎంజీఎం దవాఖానకు తరలించారు.

ఒకరికి మూడేళ్ల జైలు

నర్సింహులపేట : వరకట్న వేదింపుల కేసులో ఓ వ్యక్తికి తొర్రూరు సివిల్ కోర్టు జడ్జి ఎం సరితా మూడేళ్ల జైలుశిక్ష విధించినట్లు ఎస్సై సతీశ్ గురువారం తెలిపారు. మండలంలోని పడమటిగూడెం గ్రామానికి చెందిన కొండా తేజస్విని భర్త రమేశ్ అదనపు కట్నం కోసం ఇబ్బందులు పెట్టడంతో ఆమె పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కాగా, గురువారం జడ్జి వేదింపుల కేసులో రమేశ్‌కు జైలుశిక్ష విధించినట్లు తెలిపారు.

బాల్య వివాహాలను అరికట్టాలి

కేసముద్రం, జనవరి 18 : బ్యాల వివాహాలను అరికట్టాలని జిల్లా మహిళా సాధికారిత అధికారి నలమాస అరుణ అన్నారు. మండలంలోని పెనుగొండ ప్రభుత్వ పాఠశాలలో గురువారం 'బేటీ బచావో, బేటీ పడావో' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాలికలు తమ హక్కులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఏదైనా సమస్య ఏర్పడితే వెంటనే 1098, 181, 100, 1930 వంటి హెల్ప్‌లైన్ నంబర్లకు ఫోన్ చేయాలన్నారు. బాల్య వివాహాల నిర్మూలనకు యువత కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కాలేరు యాదగిరి, సిబ్బంది సంధ్యారాణి, రాకేశ్ ఉన్నారు.

ఉపాధి పనులపై గ్రామాల్లో సామాజిక తనిఖీ

రికార్డులను పరిశీలిస్తున్న కార్యదర్శులు

నర్సింహులపేట, జనవరి 18 : ఉపాధి హామీ పథకంలో వివిధ గ్రామాల్లో నిర్వహించిన పనులపై సామాజిక తనిఖీలు నిర్వహించేందుకు రికార్డులు సిద్ధం చేస్తున్నట్లు ఎంపీడీవో బీ భారతీ గురువారం తెలిపారు. మండలంలోని 22 పంచాయతీల పరిధిలో 2021 అక్టోబర్ నుంచి 2023 మార్చి వరకు నిర్వహించిన రూ. 7 కోట్ల పనులపై సామాజిక తనిఖీ ఎస్సార్పీ నర్సయ్య ఆధ్వర్యంలో సామాజిక బృందం సభ్యులు పనులపై తనిఖీలు నిర్వహించారు. 18 నెలలకు సంబంధించిన ఉపాధి హామీ కూలీల మాస్టర్లు, పనులకు సంబంధించిన పూర్తి వివరాలకు సంబంధించిన రికార్డులు సిద్ధం చేయాలని పంచాయతీ కార్యదర్శులను, ఫీల్డ్ అసిస్టెంట్లను ఆదేశించారు. తనిఖీకి వచ్చే సామాజిక బృందం సభ్యులకు ఉపాధిహామీ కూలీలు, రైతులు సహకరించాలన్నారు.

'ఉపాధ్యాయ పెండింగ్ బిల్లులు చెల్లించాలి'

నెల్లికుదురు, జనవరి 18 : పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయుల వివిధ రకాల బిల్లులను చెల్లించాలని డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్(డీటీఎఫ్) మండలాధ్యక్షుడు ఎం రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ముందుగా మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో గురువారం డీటీఎఫ్ డైరీ, క్యాలెండర్‌ను ఆ పాఠశాల ఇన్‌చార్జి హెచ్ఎం పరంకుషాచారి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ ఉపాధ్యాయుల ప్రమోషన్ల విషయంలో డీఎస్సీ రాసేటప్పుడు లేని టెట్ అర్హత ఇప్పుడు ప్రమోషన్‌లో కొత్తగా చేర్చడం ఎందుకని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో డీటీఎఫ్ నాయకులు కుమారస్వామి, పీ యాదగిరి, డీ రాజశేఖర్, ఎస్ రమేశ్, కే వెంకన్న, మహముద్, పీ ఉపేందర్, స్థానిక నెల్లికుదురు జడ్పీహెచ్ఎస్ ఉపాధ్యాయులు ఎం భాస్కర్, దయాకర్, రమేశ్, దర్గయ్య, రజినీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

మనస్తాపంతో విద్యార్థిని ఆత్మహత్య

కురవి, జనవరి 18: మనస్తాపంతో విద్యార్థిని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన నేరడ గ్రామంలో జరిగింది. కుటుంబ సభ్యుల కథనం ప్రకారం.. నేరడ గ్రామానికి చెందిన సోందు, రజియా దంపతులు రెండో కూతురు షేక్ అజియా (17) వరంగల్ మైనార్టీ కళాశాలలో ఇంటర్ మొద టి సంవత్సరం చదువుతున్నది. సంక్రాంతి సెలవులకు ఇంటి కి వచ్చింది. ఒక సబ్జెక్ట్‌లో ఫెయిల్ కావడంతో మనస్తాపానికి గురై గురువారం బావిలో దూకి ఆత్మహత్యకు పాల్పడింది.

అక్రమ పాస్‌బుక్‌ను రద్దు చేయాలి

తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న బాధిత రైతులు

నెల్లికుదురు, జనవరి 18 : అక్రమ పద్ధతి పట్టా పాస్ పుస్తకం మోకాపై ఉండి భూమిని సేద్యం చేసుకుంటున్న వారికి కాకుండా ఇతరుల పేరు మీద అక్రమంగా చేసుకున్న పట్టాదారు పాస్ పుస్తకాన్ని వెంటనే రద్దు చేయాలని బాధిత రైతులు సంబంధిత అధికారులను డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం తహసీల్దార్ రాజుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బాధిత రైతులు మాట్లాడుతూ.. మండలంలోని వెంకటాపురం గ్రామానికి చెందిన తూటి వెంకన్న, తూటి రవీందర్, మిషిని నర్సయ్యకు రాజులకొత్తపల్లి రెవెన్యూ పరిధిలోని 158 సర్వే నంబర్‌లో 2.08 ఎకరాల భూమి ఉండగా, 1965 నుంచి మోకాలో ఉండి సాగు చేసుకుంటున్నట్లు తెలిపారు. ఆ భూమికి అర్హులమైన తమకు అధికారులు పాస్ పుస్తకం పొలం శ్రీనివాస్‌రెడ్డి, సత్తిరెడ్డి పట్టాదారు పాస్ పుస్తకం ఇచ్చినట్లు చెప్పారు. ఆ భూమిని సేద్యం చేయొద్దని ఇటీవల శ్రీనివాస్ రెడ్డి, సత్తిరెడ్డి తమకు నోటీసులు పంపించి ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి మోకాపై ఉండి సేద్యం చేసుకుంటున్న తమకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి వరిపల్లి వెంకన్న, నాయకులు చిర్ర వెంకన్న, సత్యనారాయణ, యాసం వెంకన్న, నర్సయ్య పాల్గొన్నారు.

క్రీడలతో స్నేహభావం పెంపొందుతుంది

క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభిస్తున్న తహసీల్దార్ రాములు

గంగారం, జనవరి 18 : క్రీడలతో యువతలో స్నేహభావం పెంపొందుతుందని తహసీల్దార్ రాములు సూచించారు. గురువారం మండల కేంద్రంలోని రేపల్లెవాడ చైతన్య యువజన సంఘం ఆధ్వర్యంలో గంగారం, కొత్తగూడ, బయ్యారం, ఇ ల్లెందు, నర్సంపేట, ములుగు, గుండాల, గూడూరు, ఖానా పురం, టేకులపల్లి మండలాల స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను తహసీల్దార్ రాములు స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులతో ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ క్రీడల్లో రాణిస్తే బంగారు భవిష్యత్ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో అటవీశాఖ రేంజర్ చలపతి, సర్పంచ్ చింత సారక్క, తుడుందెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షుడు భూర్క యాదగిరి, ఉద్యోగులు జెజ్జరి లక్ష్మీనర్సు, జెజ్జరి వెంకటేశ్వర్లు, నర్సయ్య, రాజు, రంజిత్, యువత పాల్గొన్నారు.

అన్నదానం..

ఇనుగుర్తి, జనవరి18 : అయ్యగారిపల్లిలోని వివేకానంద సెంటర్లో గురువారం కేసముద్రం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అల్పాహారం, అన్నదానం చేశారు. అదే గ్రామానికి చెందిన మామిడి అశోక్ సొంత ఖర్చుతో అన్నదానం ఈ కా ర్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ ప్రెసిడెంట్ బెజ్జం ప్రేమ్ కుమార్, ట్రెజరర్ సామకూర నర్సయ్య, ఎర్నం శ్రీరాములు, చింత కరుణా కర్, వీరెందర్‌రెడ్డి, కొడకండ్ల ప్రభాకర్, మడిపెద్ది వెంకటేశ్ పాల్గొన్నారు.

పూలే విగ్రహ ఆవిష్కరణకు భూమిపూజ చేస్తున్న పూర్వ విద్యార్థులు

సావిత్రీబాయి పూలేను ఆదర్శంగా తీసుకోవాలి

తొర్రూరు, జనవరి 18 : దేశ మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రీబాయి పూలేను ఆదర్శంగా తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ మండలాధ్యక్షుడు తలారి అశోక్ సూచించారు. 1997-98 పదో తరగతి పూర్వ విద్యార్థుల సహకారంతో మండలంలోని హరిపిరాల ఉన్నత పాఠశాలలో సావిత్రీబాయి పూలే విగ్రహ ఆవిష్కరణకు భూమిపూజ చేశారు. స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు బీవీ రావు, స్కూల్ చైర్మన్ ఉప్పలయ్య, ఉపాధ్యాయులు, పదో తరగతి పూర్వ విద్యార్థులు రమేశ్, భిక్షమాచారి, ఎల్లయ్య, సోమేశ్వర్ పాల్గొన్నారు.



రాష్ట్ర ప్రథమ మహాసభల కరపత్రాలను ఆవిష్కరిస్తున్న బీకు, పంచాయతీ సిబ్బంది

పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

తొర్రూరు, జనవరి 18 : రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 50 వేల మందిపైగా ఉన్న గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ ప్రగతిశీల గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్(ఐఎఫ్‌టీయూ) జిల్లా అధ్యక్షుడు పాడ్యా బీకు డిమాండ్ చేశారు. గురువారం డివిజన్ కేంద్రంలోని ప్రజాపంద పార్టీ కార్యాలయంలో రాష్ట్ర ప్రథమ మహాసభ కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ